విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 11, అక్టోబర్ 2023

అతివృష్టి,అనావృష్టితో అనంతలో తీవ్ర కరవు

సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

ఏపీ వ్య.కా.సం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం : జిల్లాలో కరువు తీవ్ర స్థాయిలో ఉందని గ్రామీణ ప్రాంతాల వ్యవసాయ కూలీలకు సరైన ఉపాధి లభించడం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. ఈమేరకు మంగళ వారం కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో ఏపీ వ్యకాస ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సంగప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాఫర్, కేశవరెడ్డి ముఖ్య అతథులుగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ అతివృష్టి అనావృష్టితో కారణంగా ఈ ఏడాది తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని ముఖ్యంగా రాయలసీమతో పాటు ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యంత దారుణమైన కరువు ఛాయలు ఏర్పడ్డాయని విచారం వ్యక్తం చేశారు.డౌన్ టు ఎర్త్ సంస్థ చేసిన సర్వే ఇందుకు నిదర్శనమని అన్నారు. కరువు కోరల నుండి పేదలు,వ్యవసాయ కూలీలు, రైతులను విముక్తి చేసి వలసలు ఆపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని ఏకరువు పెట్టారు. వ్యవసాయ పనులు లేక గ్రామాలకు గ్రామాలే ఖాళీ అవుతున్నాయని గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు, వ్యవసాయ కూలీలకు, రైతులకు, చేతి వృత్తి దారులకు ఉపాధి చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలాలను కరువు మండ లాలుగా ప్రకటించాలన్నారు. వ్యవసాయ కూలీలు, పేదల కుటుంబాలకు నెలకు పదివేల రూపాయల పెన్షన్‌తో పాటు ప్రతి నెల 35 కేజీల బియ్యం ఇతర నిత్యావసర వస్తువులు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో పాలక ప్రభుత్వాలను స్తంభింపచేస్తామని హెచ్చ రించారు. ఏపీ వ్య.కాసం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు ఈనెల 17న జిల్లా కేంద్రంలోని సంఘమేష్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర సదస్సును అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యకాస డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పెద్దయ్య,ఆఫీస్ బేరర్స్, తిరుపాలు, దేవేంద్ర, చెంద్రాయుడు, శివ, శ్రీనా, రామాంజనేయులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జిలు తగ్గించకుంటే ప్రజల ఓట్లే ఉరితాళ్లు

విశాలాంధ్ర - బ్యూరో అనంతపురం : విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే రానున్న ఎన్నికల్లో ప్రజల ఓట్లే మీకు ఉరితాళ్లుగా బిగిసుకుంటాయని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ట్రూ అప్ సర్దుబాటు చార్జీలు రద్దు చేసి స్మార్ట్ మీటర్ల బిగింపు నిలిపివేయాలని, వ్యవసాయ పంపు సెట్లకు ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని మంగళవారం రెండవ రోజు సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన నగరంలోని బళ్ళారి బైపాస్ సర్కిల్‌లో వీధి సమావేశం నిర్వహించి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.అనంతరం రూరల్ పరిధిలోని తపోవనం సర్కిల్, నడిమి వంక తదితర ప్రాంతాల్లో వీధి సమావేశాలు నిర్వహించి ప్రజలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి వేసిన ఆయా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు.సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నల్లప్ప సీపీఐ ఎమ్ఎల్ న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి వీర నారప్ప, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు యేసు రత్నం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో సీఎం జగన్ విద్యుత్ చార్జీలను పెంచి మరింత ఆర్థిక సంక్షోభాన్ని తీసుకు వస్తున్నాడని విమర్శించారు. తాను అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచనని మాట ఇచ్చిన వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చి విపరీతంగా 7 మార్లు విద్యుత్ చార్జీలు పెంచి మాట తప్పి మడమ తిప్పాడని ఘాటుగా విమర్శించారు. ఆక్రమంలోనే వ్యవసాయ పంపుసెట్లకు కరెంటు మీటర్లు బిగించి రైతుల మెడలకు ఉరితాళ్ళు బిగించబోతున్నాడని మండి పడ్డారు. విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించకపోతే ప్రజలే ఓట్లతో వైసీపీని ఉరితాళ్ళతో వ్రేలాడదీస్తారని హెచ్చరించారు. 2022లో ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణ బిల్లు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో మిలిటెంట్ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శులు రమణ, అల్లిపీర, సీపీఎం నాయకులు వలి, వెంకటనారాయణ, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సీఎం మొండిచేయి

- కార్పొరేషన్లు బ్రష్టు పట్టించి యువత పొట్టకొట్టాడు
- ఏపీ ఆదాయ వనరులను అదానీకి కట్టబెట్టాడు..
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

విశాలాంధ్ర- బ్యూరో అనంతపురం : రాష్ట్రంలో ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన మేలు ఏమీ లేదని ఆయా కార్పొరేషన్లు బ్రష్టు పట్టించి నిరుద్యోగ యువత పొట్టలు కొట్టాడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం గుంతకల్లు పట్టణ కేంద్రంలోని సిపిఐ ప్రధాన కార్యాల యంలో జగదీష్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సీఎం జగన్ ఓట్ల కోసం దళిత వర్గాలపై కూని రాగాలు వలకపోస్తే సరిపోదని ఎస్సి ఎస్టీ బీసీ, మైనార్టీ కులాలకు ఆయన చేసింది శూన్యమని ఏకరువు పెట్టారు. రాష్ట్రానికి చెందిన ఆదాయ వనరులన్నింటిని అదానీ కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టి ఏపీని అప్పుల్లో ముంచేశా డని విమర్శించారు. మొత్తం అధికారాలు తన సొంత సామాజిక వర్గానికి అంటగట్టి మిగిలిన అన్ని కులాలను నిర్లక్ష్యం చేశాడని సీఎం జగన్‌పై మండిపడ్డారు. ఓట్ల కోసం బడుగు వర్గాలపై ప్రేమను నటిస్తూ ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తే సరి పోదని ఎద్దేవా చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఏ సభలోనూ సరైన ప్రాధాన్యత నివ్వలేదని బహిరంగ సభల్లో సైతం కుర్చీలో కూర్చోడానికి అర్హత లేనివిధంగా సొంత పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులపై వివక్ష చూపిస్తున్నాడని జగన్ తీరును తప్పుబట్టారు. ఆయా వర్గాలకు కేవలం రెండు మంత్రి పదవులు మూడు కార్పొ రేషన్‌లు ముట్టజెప్పి సబ్ ప్లాన్ నిధులు మొత్తం నొక్కేశాడని దీంతో యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయా యని నిప్పులుచెరిగారు. దళిత విద్యావంతుడు డాక్టర్ సుధాకర్ చనిపోవడానికి సీఎం జగన్ బాధ్యు డన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దళిత సామజిక వర్గానికి చెందిన డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరి చేస్తే ఏవిధమైన చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. నవరత్నాలు, అంటూ ప్రజలను మభ్య పెట్టి పేద, మధ్య తరగతి కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందకుండా చేశారని ఇసుక, కంకర, స్టీల్, తదితర ధరలు విపరీతంగా పెరిగాయని వీటికి తోడు ఇంటి పన్ను, చెత్త పన్ను,విద్యుత్ ఛార్జీలు, రిజిస్ట్రేషన్ ఫీజులు, పెట్రోల్ డీజిల్ ధరలు, అక్రమ మద్యం అమ్మకం తదితర నవభారాలు జనంపై మోపి వారి రక్తాన్ని జలగల్లా పీలుస్తు న్నారన్నారు. రాష్ట్రంలోని ఓడరేవులు, బడా కాంట్రాక్టులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, కారుచౌకగా ప్రభుత్వ భూములు అదానీకి కట్టబెట్టి రాష్ట్రాన్ని అప్పుల్లో కూరుకుపోయేలా చేశాడని విరుచుకుపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీకి కొమ్ముకాస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాలా దివాళా తీయించా రన్నారు. కార్యక్రమంలో సిపిఐ గుంతకల్లు నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, పట్టణ సహాయ కార్యదర్శి యస్.యండి గౌస్, ఈశ్వరయ్య, నందు పాల్గొన్నారు.

ఆరోగ్య క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - కొత్తచెరువు : జగనన్న ఆరోగ్య సురక్ష కాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కొత్తచెరువు లోని గ్రామ సచివాలయంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరాలను తనిఖీ చేశారు. హెల్ప్ డెస్క్, ఓపి రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐటి రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు, మందులిచ్చే కౌంటర్, పిడియాట్రిక్, న్యూట్రిషన్ స్టాల్, కంటి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. రోగులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడుతూ ఏడు రకాల పరీక్షలను నిర్వహించి, హెల్త్ ప్రొఫైల్‌లో వారి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. 350 మందికి టోకన్లు అందజేశామని ప్రత్యేక అధికారి తెలిపారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ కృష్ణారెడ్డి, ఎమ్మార్వో రామాంజ నేయులు రెడ్డి, ఈ ఓఆర్‌డి సిద్ధారెడ్డి సర్పంచ్ రాధా నాగరాజు డాక్టర్లు మమత భవాని, అశ్వత్ కుమాం పాల్గొన్నారు.

చంద్రబాబు నిర్దోషి : కార్పొరేటర్ రాజారావు

విశాలాంధ్ర- అనంతపురం : మాజీ సీఎం చంద్రబాబుది అక్రమ అరెస్టు అని అనంతపురం 36వ డివిజన్ కార్పొరేటర్ రాజారావు అన్నారు. 30 రోజులుగా జరుగుతున్న నిరసన దీక్షా కార్యక్రమాలలో భాగంగా మంగళవారం అరాఫత్‌లి మసీదులో ముస్లిం సోదరులతో కలిసి దువా చేశారు. కార్యక్రమంలో సలీం, జాఫర్, రఫీ, జీలాన్, హరి, మల్లేష్, జయసింహ పాల్గొఆన్నరు.

రైతులను ఆదుకోవడంలో విఫలం,,

విశాలాంధ్ర -లేపాక్షి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలపై పెట్టిన దృష్టి కష్టాల్లో ఉన్న రైతన్నలను ఆదుకోవడంలో ఎందుకు చూపడం లేదని రాష్ట్ర వ్యవసాయ సంఘం ఉపాధ్యక్షుడు కాటమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జేవి రమణ, ప్రధాన కార్యదర్శి కె.వి చలపతి అన్నారు. మంగళవారం ఉదయం లేపాక్షి లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వ్యవసాయ సంఘం సహాయ కార్యదర్శి గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం వ్యవసాయ సంఘం నూతన లేపాక్షి కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షునిగా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా హనుమంతప్ప, 7 మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రవీందర్ రెడ్డి, గంగాధరప్ప పాల్గొన్నారు..

చంద్రబాబు కోం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- అనంతపురం: మాజీ సీఎం చంద్రబాబు అక్రమ కస్టడీ నిరసిస్తూ, ఆయన క్షేమంగా బయటికి రావాలని పాతూరులో టిడిపి నగర అధ్య క్షుడు మారుతి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి గుడిలో, రుద్రంపేట క్లస్టర్ గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. క్లస్టర్ ఇంచార్జ్ నరిపూటి రమణ ఆధ్వర్యంలో, క్రిస్టియన్ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్ హెర్మోన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి ఆంజనేయ స్వామి గుడిలో, మాజీ కార్పొరేటర్ రాజారావ్ ఆధ్వర్యంలో మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

జగన్ ఆనందం కోసమే సిఐడి కేసులు

విశాలాంధ్ర- అనంతపురం: జగన్ రెడ్డి ఆనందం కోసం సిఐడి అధికారులు అతి చొరవతో కేసులు నమోదు చేస్తున్నారని, అక్రమ కేసులకు భయపడేది లేదని ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం అర్బన్ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. జగన్ వ్యవస్థల్ని అడ్డుపెట్టుకొని చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించారన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు

విశాలాంధ్ర- ఓడీసీ రూరల్ : ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మల్లికార్జున రెడ్డి హెచ్చరించారు. మండలంలోని గజ్జికుంటపల్లి తాండాకు చెందిన గోపే నాయక్ కుమారుడు కుమావత్ రమేష్ నాయక్, బొడెద్దుల పల్లి గ్రామానికి చెందిన రాజన్న నాయుడు కుమారుడు భాస్కర్ నాయుడు పర్మిషన్‌లు లేకుండా సోమవతి నదియేరు నుండి ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుకను లోడు చేసుకొని తీసుకువెళ్తుండగా మల్లురమ్మ గుడి వద్ద రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

బాబు నిర్దోషిగా బయటకు రావాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు: మాజీ సీఎం చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల నుండి నిర్దోషిగా బయటకు రావాలని టీడీపీ మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు ఆకాంక్షించారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల కేంద్రంలో ఉన్న గ్రామ దేవతలైన మారెమ్మ దేవత, శ్రీ సయ్యద్ సర్దార్ వలి దర్గాలో మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

అవినీతిని బాబుపై రుద్దాలని చూస్తున్నారు : పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు : సీఎం జగన్‌కు ప్రతిపక్షాలపై కక్ష సాధింపుపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని మాజీ మంత్రి పరి టాల సునీత అన్నా రు. అనంతపురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజల్లోకి విస్తృతంగా వెళుతుండటంతో దానికి భయపడిన జగన్ అవినీతి అంటూ కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారన్నారు. టిడిపి అధికారంలో ఉండగా రూ.6 కోట్ల అవినీతి జరిగిందని చెప్పిన సీఎం జగన్ ఇప్పటివరకు ఒక్క రూపాయి అవినీతి నిరూపించగలిగారా అని ప్రశ్నించారు.

జగన్ రెడ్డి ఆనందం కోసం సిఐడి కేసులు

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం : జగన్ రెడ్డి ఆనందం కోసం సిఐడి అధికారులు అతి చొరవ తీసుకుని కేసులు నమోదు చేస్తున్నారని, అక్రమ కేసులకు భయపడేది లేదని ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని అనంతపురం మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొ న్నారు. మంగళవారం అనంతపురం అర్బన్ కార్యాల యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లా డుతూ ఓటమి భయంతోనే జగన్మోహన్ రెడ్డి వ్యవస్థల్ని అడ్డుపెట్టుకొని చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నా రన్నారని, స్కిల్ డెవలప్మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒకదాని తర్వాత ఒకటి కేసులు బనాయిస్తున్నారని, టిడిపి హయాంలో ఆరు లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ వైసీపీ నేతలంతా నోరునెత్తి బాదుకుంటున్నారని అధికా రంలోకి వచ్చి నాలుగేళ్లయిన రూ.60ల అవినీతి కూడా నిరూపించలేకపోయారని, రాష్ట్రంలో యువ తకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేశామని తెలిపారు.

విద్యుత్ చార్జీల భారం తగ్గించాలి

స్మార్ట్ మీటర్లు ఉపసరించుకోవాలి

వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాలి

విశాలాంధ్ర -బొమ్మనహాళ్: విద్యుత్ చార్జీలు తగ్గించాలని ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీలు రద్దుచేసి స్మార్ట్ మీటర్లు బిగింపు నిలిపివేయాలని తాలూకా సీపీఐ కార్యదర్శి నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఉద్దేహాళ్ బొమ్మనహాళ్ తదితర గ్రామాల్లోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసు కుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరిస్తూ ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలు తెలుసుకొంటూ విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని సిపిఐ నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటీక రించేందుకు నూతన విద్యుత్ చట్టాన్ని తెచ్చిందని, దేశంలో అందరికంటే ముందు అమలు చేసేందుకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సిద్ధమైందని ధ్వజమెత్తారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టడం స్మార్ట్ మీటర్ల పేరుతో ఆదాని కంపెనీకి వేల కోట్లు దోచిపెట్టడానికి శ్రీకారం చుట్టారని ఆరోపిం చారు. పంటలు లేక పెట్టిన పెట్టుబడులు చేతికిరాక అష్ట కష్టాలతోలి లి కొట్టుమిట్టాడుతుంటే ఇప్పుడు విద్యుత్ చార్జీల భారం మోపేందుకు సిద్ధమయ్యారని పేర్కొనారు. ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, కరెంటు కోతలు అరికట్టాలని, 200 యూనిట్లు వినియోగించే పేద గృహ వినియోగదారులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని, చేతివృత్తిదారులకు ఇస్తున్న రాయితీలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గం నాయకులు తిప్పేస్వామి నర్సింహులు, రాయదుర్గం తాలూకా అధ్యక్షు కార్యదర్శులు కుమార్ కోట్రిష్, బొమ్మనాహాల్ మండలం ఇంచార్జ్ యోగేంద్ర తదితరులుపాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు ఉపసంహరించుకోవాలి

-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : విద్యుత్ బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలి అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి పేర్కొన్నారు. మంగళవారం బుక్కరాయసముద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో విద్యుత్ విద్యుత్ బిల్లులు పెంపు, ట్రూ ఆఫ్ చార్జెస్, అదనపు రుసుములు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగింపు, ఎస్సీ, ఎస్టీ వృత్తిదారులకు నివసిస్తున్న 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ రాయితీలు తొలగింపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కే.మరిస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, మండల సహాయ కార్యదర్శి శ్రీనివాసురావు, మండల కార్యవర్గ సభ్యులు నాగేంద్ర, మునీర్, మధు, నాగరాజు పాల్గొన్నారు.

15న ఏపీయూడబ్ల్యూజే జిల్లా మహాసభ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ఏపీయూడబ్ల్యూజే) జిల్లా మహాసభను ఈ నెల15 న ఆదివారం ఉదయం 10 గంటలకు రుద్రంపేట బైపాస్ వద్ద ఉన్న వాల్మీకి కళ్యాణ మంటపంలో నిర్వహిం చనున్నట్లు యూనియన్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ అయూఫ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మహాసభను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

బాబుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి..

విశాలాంధ్ర-శింగనమల: మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయడును అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమని తెలుగుదేశం పార్టీ నాయకులు మసద్వలి విమర్శించారు, బాబుతో నేను సైతం అంటూ నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసనలు చేస్తూ చంద్రబాబును అక్రమ కేసులో అన్యాయంగా ఇరికించి జైల్లో పెట్టారంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎరెన్ని కుట్రలు చేసినప్పటికీ ఇక వారి ఆటలు సాగవని హెచ్చరించారు. వైకాపా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి తొందరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

సుంకులమ్మ జాతరలో జెసి దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర- యాడికి : కోన ఉప్పలపాడు టిడిపి కార్యకర్త రంగన్న ఆహ్వానంమేరకు మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి మంగళవారం సుంకులమ్మ జాతరకు హాజరయ్యారు. గ్రామస్తులు జెసికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జెసి దివాకర్ రెడ్డి స్థానిక తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని, వైసీపీ ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయారని వచ్చే ఎన్నికలలో టిడిపి ఘన విజయం సాధిస్తుందని అన్నారు.

కానిస్టేబుల్ కిడ్నీ మార్పిడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర -అనంతపురం వైద్యం : అనంతపురం డి.టి.సి కానిస్టేబుల్ ఎన్.రవికుమార్‌కు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం సహచర బ్యాచిమేట్లు ఆర్థిక సాయం అందించారు. ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ చేతుల మీదుగా బ్యాచి మేట్లు, డీసీఆర్బీ, రాయదుర్గం రూరల్, కళ్యాణదుర్గం, కళ్యాణదుర్గం రూరల్ సి.ఐలు విశ్వనాథచౌదరి, యుగంధర్, తేజోమూర్తి, శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమీకరించిన రూ. 2.13 లక్షల నగదు మంగళవారం అందజేశారు. ఇదివరకే ఆర్డీటీ వారు ఎస్పీ సూచనలతో సదరు కానిస్టేబుల్ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం రూ.6 లక్షలు అందజేశారు. ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌కి ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. సహచర సిబ్బందిని అభినందించారు. అదనపు ఎస్పీ ఆర్‌విజయభాస్కర్ రెడ్డి, డీసీఆర్బీ సి.ఐవిశ్వనాథ్, సాకే త్రిలోక్‌నాద్ పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన తప్పనిసరి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ దీన

విశాలాంధ్ర -అనంతపురం వైద్యం : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఇన్నర్ వీల్ క్లబ్ అనంతపురం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ అధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి దీన, పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ కె.శ్రీనివాసరావు హాజరయ్యారు. సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి దీన మాట్లాడుతూ వివక్షకు తావులేకుండా, కుల మత వర్గ విచక్షణ రహితంగా సమాజంలోని మనుషులు ఉన్నప్పుడు అందమైన మానసిక ఆరోగ్యంతో కూడిన సమాజాన్ని నిర్మించగలమని, అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతతో పక్క వారిని ప్రేమగా పలకరించడం, చేతనైనంత మేరకు సాయం చేయాలన్నారు. డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితులలోనైనా సంయ మనం కోల్పోకుండా వ్యవహరించగలగే స్థితి ప్రజ్ఞత లభిస్తుందని తెలిపారు. యువత ముఖ్యంగా సెల్ ఫోన్లకి బానిస కారాదని తెలిపారు ఘనంగా ప్రపంచ

విశాలాంధ్ర- అనంతపురం వైద్యం: కేంద్రీయ విశ్వవిద్యాలయం, అప్లైడ్ సైకా లజీ విభాగం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని అక్టోబర్ 9 మరియు 10వ తేదీలలో ఘనంగా జరుపుకుంది. ఆటలు, సాంస్కృతిక కార్యక్ర మాలు, అద్భుతమైన ఫ్లాష్ మాబ్ ప్రదర్శన, పలు రకాల కార్యక్రమాలు జరిగాయి. వైస్‌ఛాన్సలర్, ఎస్.ఎ.కోరి మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యత తెలిపారు.

స్మార్ట్ మీటర్ల ఆలోచన మానుకోండి

విశాలాంధ్ర-రాప్తాడు: కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభు త్వాలు అధికారంలో వచ్చినప్పటి నుండి విద్యుత్ వినియోగ దారులపై భారం మోపుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ఛార్జీలపై మంగళవారం రాప్తాడులో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. దేశంలో అనేక రాష్ట్రాలు విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకించినా అందరికంటే ముందుగా అమలు చేసేందుకు సీఎం జగన్ ఉవ్విళ్ళూరుతున్నారన్నారు. 2000లో విద్యుత్ చార్జీలు పెంచిన అప్పటి టిడిపి ప్రభుత్వానికి ప్రజలు, వామపక్ష పార్టీలు గట్టిగా బుద్ధి చెప్పిన ఘటన ప్రభుత్వాలు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. సోలార్ ఎనర్జీ పేరుతో రైతుల నుండి భూములను లాగేసుకోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం మం డల కార్యదర్శులు రవీంద్ర, పోతలయ్య సిపిఐ రైతు సంఘం నాయ కులు చలపతి, ఏఐవైఎఫ్ ధనుంజయ, రసూల్ బాషా పాల్గొన్నారు.

జగన్ రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదు.. మాజీ మంత్రిపల్లె

విశాలాంధ్ర– పుట్టపర్తి : ఓటమి భయంతోనే సీఎం జగన్ వ్యవస్థల్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారంటూ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం తెలుగుదేశం కార్యాలయం ముందు రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ జగన్‌రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదంటూ ప్రజాక్షేత్రంలోకి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి అవినీతిని కక్షపూరిత రాజకీయాలను ప్రజలకి తీసుకెళ్తామన్నారు. స్కిల్ డెవలప్ మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒక దాని తర్వాత మరో కేసులు పెడుతున్నారని, టీడీపీ హయాంలో 6 లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ సీఎం జగన్ సహా వైసీపీ నేతలంతా నోరు నెత్తూ బాదుకున్నారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల యినా రూ.60ల అవినీతిని కూడా నిరూపించలేకపోయా రని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్ మెంట్ ఏర్పాటు చేశారు, కానీ జగన్ రాజకీయకక్షతోనే దాన్ని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా లేకుండా చేశారన్నారు. ఈ కేసు రిమాండ్ రిపోర్ట్ పేజీ నెం-16లో ఒక పేరాలో రూ.145.37 కోట్లని, మరో పేరాలో రూ.279 కోట్లు అని, పేజీ నెం-21లో అసలు ఈ సొమ్మంతా ఎటు పోయిందో, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తెలియదని సీఐడీ చెప్పింది, డబ్బు ఎంతో తెలియకుండా, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తేలకుండా, చంద్రబాబు తప్పు చేశాడని ఎలా అంటారని వైసీపీ ప్రభుత్వాన్ని పల్లె ప్రశ్నించారు. ఫైబర్ పై ఖర్చు రూ. 280 కోట్లు ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ. 900 కోట్లు నిజం అవినీతి అబద్దం. రాష్ట్ర ప్రజలకు నెలకు రూ.149కే ఇంటికి ఇంటర్నెట్, ఫోన్, టీవీ ఛానళ్ల సౌకర్యం కల్పించాం. ఫైబర్ అండర్ గ్రౌండ్ కేబుల్స్ కోసం రూ.5 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు కానీ అండర్ గ్రౌండ్ కేబుల్స్‌కు అంత ఖర్చు వద్దని కరెంట్ పోల్స్ ను వినియోగించుకుని ఫైబర్ గ్రిడ్ ఏర్పాటు చేయటం జరిగింది. రూ.5వేల కోట్ల ఖర్చును రూ.330కోట్లకు చంద్రబాబు తగ్గించారు. చివరకు రూ.328 కోట్లకే టెండర్ ఖరారు చేశారు. ఇందులో ఎలాంటి అవినీతి జరగకున్నా.. కేవలం రాజకీయ కక్ష, దురాలోచనతోనే అక్రమ కేసులు మోపుతున్నారని చంద్రబాబు గారు ఎంతో ముందు చూపుతో ప్రజా సొమ్ము దుర్వినియోగం కాకుండా చూసి వారికి తక్కువ ఖర్చుతోనే ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు.

ఈనెల 16న ఈవీఎం ఫస్ట్ లెవెల్ చెక్..

రాజకీయ పార్టీలు తప్పనిసరిగా హాజరవ్వాలి

27న ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్ పబ్లిష్ చేస్తాం

ఫిర్యాదులను వందశాతం పరిశీలన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

విశాలాంధ్ర పుట్టపర్తి: ఈనెల 16 తేదీన ధర్మవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఉదయం 9 గంటలకుజరిగే ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెక్ (ఎఫ్.ఎల్.సి) కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ పి.అరుణబాబు రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. మంగళవారం కలెక్టరేట్లో మినీ కన్ఫరెన్స్ హాల్ నందురాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్‌సి ప్రక్రియ విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాజకీయ పార్టీలకు కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఈవీఎంల పనితీరుకు సంబంధించి ఎఫ్.ఎల్.సి చాలా ముఖ్యమైన అంశం. సదరు కార్యక్రమం నిర్వహించే సమయంలో రాజకీయ పార్టీల భాగస్వామ్యం ఎంతో కీలకం అన్నారు. కాబట్టి ఆయా పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాల్సి ఉందన్నారు. ఎఫ్ఎల్సి కి సంబంధించి ఎలక్షన్ కమిషన్ నుంచి షెడ్యూల్ రాగానే రాజకీయ పార్టీలకు సమాచారం ఇస్తాం. జిల్లాకు అందిన 3021 సీయూలు 3030 బియూలు, 3030వివి ప్యాట్ లు మొత్తంగా 9081 ఈవీఎంల స్కాన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. మొత్తం బియు, సియు లకు యాక్సెప్టెన్సీ టెస్ట్ కూడా పూర్తి చేశామన్నారు. వివి ప్యాట్‌లకు యాక్సెప్టెన్సీ టెస్ట్ పూర్తయిందని మిగిలిన వాటి ప్రక్రియ కొనసాగుతోందని అక్టోబర్ 13లోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. యాక్సెప్టెన్సీ టెస్ట్ పూర్తయిన పిదప వచ్చేవారం ఈవీఎంల వివరాలు రాజకీయ పార్టీలకు అందజేస్తామన్నారు. డిఫెక్టివ్ ఈవీఎంల వివరాలు కూడా రాజకీయ పార్టీలకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈవీఎంల ఎఫ్ఎల్ సి తర్వాత రాండమైజేషన్ చేస్తామని, వాటి భద్రత అంశంలో ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల మేరకు మాక్ పోల్ కూడా నిర్వహిస్తామని చెప్పారు. పార్టీలకు ఏవైనా సందేహాలు ఉన్నా సంబంధిత బెల్ ఇంజనీరింగ్ అధికారులు నివృత్తి చేయడం జరుగుతుందన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ఎలక్షన్ కమిషన్ కూడా ప్రత్యక్షంగా పరిశీలిస్తుందని చెప్పారు. సమావేశంలో సిపిఐ వేమయ్య యాదవ, సిపిఎం గౌస్, గంగాధర్ వైసిపి రంగారెడ్డి, జనసేన అబ్దుల్ అబు, ఇతర రాజకీయ పార్టీ ప్రతినిధులు, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ మైనావుద్దీన్ పాల్గొన్నారు.

రామచంద్రాపురం జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - హిందూపురం : రామచంద్రాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైసీపీ నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి పాల్గొన్నారు. చౌళూరు మధుమతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామ సచివాలయ వాలంటీర్లు, ఆశా వర్కర్లు, హెల్త్ కార్యదర్శులు ఇంటింటికి హెల్త్ క్యాంపుల నిర్వహణ, ఆరోగ్య సేవల గురించి, ప్రజలకు అవగాహన కల్పించి, అవసరైన వైద్య పరీక్షలు అందిస్తున్నారన్నారు. ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు ఆరోగ్య సూచనలు ఇస్తున్నారన్నారు. సామూహిక బాలింతల కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ నరేంద్ర కుమార్, తాసిల్దార్ స్వర్ణలత, ఎపిఎం రామకృష్ణ, ఎంపీపీ రత్నమ్మ, ఎంపీటీసీ కృష్ణ వేణి పాల్గొన్నారు.

యువరైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర– లేపాక్షి : కుశలవా సంస్థ ఆధీనంలో ఉన్న దళిత రైతుల భూములు తిరిగి దళితులకు అప్పగించాలని గత కొద్దిరోజులుగా భూ పోరాటంలో ఉన్న యువరైతు మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న వెంకటేష్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని, కెవిపిఎస్ నాయకులు హనుమయ్య, గోపాలకృష్ణ, రమణ, డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం లేపాక్షిలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి కుశలవా సంస్థ స్వాధీనం చేసుకున్న భూమిని తిరిగి ఇవ్వాలని, ప్రభుత్వం కూడా ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుని నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. సమావేశంలో నారాయణప్ప ,కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులను ప్రోత్సహించాలి..

ప్రపంచ మానసిక వికలాంగుల దినోత్సవం

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ పట్టణంలోని కొత్తపేట పాఠశాల నందు మానసిక వికలాంగుల కేంద్రంలో మంగళవారం మానసిక వికలాంగుల కేంద్రాన్ని సీనియర్ సివిల్ జడ్జి శంకర్ రావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగరాజు, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ అధ్వర్యంలో పిల్లల యోగ క్షేమాలు తెలుసుకుని స్వీట్స్ పంచారు. జడ్జి శంకర్ రావు మాట్లాడుతూ తల్లి తండ్రులు మానసిక వికలత్వంతో పిల్లలు వుండడం శాపంగా భావించకుండా వారిని సమాజంలో అన్నిరంగాల్లో ప్రవేశించేలా తీర్చిదిద్దాలని, మానసిక వికలాంగులలో కూడా ఆత్మస్థైర్యం మానసిక పరివర్తన ఉంటాయని వారినీ కొంతకాలం పాటు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పర్యవేక్షణ పెంచుకుంటే మంచి పౌరులుగా ఎదగడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక అవసరాల కేంద్రాలు స్వచ్ఛంద సంస్థలు దాతలు వారి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నందున వాటిని ఉపయోగించుకొని పిల్లలను మంచి బుద్ధి గల పిల్లలుగా తయారు చేయవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు మోహన్ నాయక్, శ్రీనివాసులు, శ్రీరాములు, కోర్టు సిబ్బంది శారదమ్మ ,గోపాల్ రెడ్డి, మూర్తి, ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు ..

విశాలాంధ్ర– ముదిగుబ్బ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, అక్రమ అరెస్ట్ నుంచీ కడిగిన ముత్యం లా బయటకు రావాలని, మండల మైనారిటీ కార్యదర్శి రియాజ్ బాషా, ప్రతాప్, కర్ణాటక రాష్ట్రంలోని మురుగుముల్లా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నకిలీ ధృవ పత్రాలపై విచారణ జరపండి

విశాలాంధ్ర -తలుపుల : నకిలీ దివ్యాంగుల పత్రాలపై విచారణ చేపట్టాలని ఎంపీపీ రఫీ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎంపీపీ చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తలుపులలో పిడిఎఫ్ పత్రిక విలేఖరిగా పనిచేస్తున్న వ్యక్తి దివ్యాంగుల సర్టిఫికెట్ లు ఇప్పించే ఇప్పిస్తానంటూ ప్రజల నుండి వేల రూపాయలు వసూలు చేస్తూ అనుకూలమైన డాక్టర్లతో నకిలీ పత్రాలను మంజూరు చేస్తున్నారని వాటిపై విచారించాలని తెలిపారు. మండల మండల వ్యాప్తంగా సుమారు 90 పైగా నకిలీ వికలాంగులు ధ్రువపత్రాలు ఉన్నాయన్నారు. అర్హులైన దివ్యాంగులు నష్టపోతున్నారని, వీటిని విచారించి నిజమైన వికలాంగు న్యాయం చేయాలని, సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సభ

విశాలాంధ్ర -తనకల్లు : మండలానికి దాదాపు రెండు సంవత్సరాలు తన సేవలందించి అందరి ప్రశంసలు పొంది బదిలీపై వెళ్తున్న ఎస్సై రాంభూపాల్ యాదవ్‌కు పోలీస్ సిబ్బంది మంగళవారం ఆత్మీయ వీడ్కోలు సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కదిరి రూరల్ సీఐ వెంకటేశ్వర్లు,తనకల్లు ఎస్ఐ రాజశేఖర్ నల్లచెరువు ఎస్ఐ లింగన్న గాండ్లపెంట ఎస్సైవెంకటనారాయణ, తలపుల ఎస్ఐలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సిఐ మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా బదిలీపై వెళ్లడం సర్వసాధారణమని కానీ మనపని తీరుకు ప్రజలు చూపే అభిమానం వెలకట్టలేనిదన్నారు.

జగన్ రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదు

విశాలాంధ్ర– పెనుకొండ: జగన్ రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బి.కె పార్థసారథి అన్నారు. మంగళవారం పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై రాజకీయ కక్ష సాధిస్తున్నారని స్కిల్ డెవలప్మెంట్ ఇన్నర్ రింగ్ రోడ్డు ఫైబర్ గ్రిడ్ అంటూ ఒకదాని తర్వాత మరో కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. టిడిపి హయాంలో ఆరు లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ వైసీపీ నేతలు గగ్గోలు పెట్టారు నాలుగేళ్లయిన రూ.60లు అవినీతి కూడా నిరూపించలేకపోయారన్నారు. ఫైబర్ పై ఖర్చు 280 కోట్లు ప్రభుత్వానికి వచ్చిన ఆదాయంతో 900 కోట్లు నిజం అవినీతి అబద్ధం రాష్ట్ర ప్రజల కోసం 149 రూపాయలకే ఇంటర్నెట్ టీవీ చానల్స్ సౌకర్యం కల్పించామని, దళితుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబుకు బెయిల్ వచ్చింది వైసీపీ పాలనలో నేరస్థులు బయట తిరుగుతున్నారని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న మహాకాళి ఉజ్జయిని దేవాలయం నందు శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న సంతకాల సేకరణ

విశాలాంధ్ర– ముదిగుబ్బ : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలంలో గల రామస్వామి తండా, పలు గ్రామాలలో సంతకాల సేకరణ చేపట్టారు. వైసీపీ తీరును ఎండగట్టారు. ప్రతి ఒక్కరు సంతకం చేసి రాష్ట్రపతికి పంపారు. ఈసైకో జగన్‌కి త్వరలో ఓటు ద్వారా బుద్దిచెపుతామని నినదించారు. కార్యక్రమంలో దేవేంద్ర నాథ్ రెడ్డి, కంటగాని నారాయణస్వామి, గణపర్తి లక్ష్మీనారాయణ, దిలీప్, సురేష్ రెడ్డి, ప్రజలు, సూర్యనారాయణ వర్గీయులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి సూచికపై అధికారులకు అవగాహన

విశాలాంధ్ర - అగళి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ అభివృద్ధి సూచికపై మండల స్థాయి అధికారులకు ఎంపీడీవో రవిప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి అధికారులు దృష్టి సాధించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం సమిష్టిగా కేటాయిస్తున్న నిధులతో అవసరమైన పనులను గుర్తించి పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రధానంగా అవసరమైన పనులు గుర్తించి పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలన్నారు. పరిష్కారం కానీ సమస్యలను మండల స్థాయి అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. 332 అంశాలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎ ఓ శ్రీనివాస్ రావు ఈఓఆర్‌డి పద్మ పంచాయతీ కార్యదర్శులు వేణుగోపాల్ ఫణిరాజు రంగనాథ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదు ..

సీఐటీయూ నాయకులు

విశాలాంధ్ర -చిలమత్తూరు : గ్రామపంచాయతీ కార్మికులకు, స్వచ్ఛ భారత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చిలమత్తూరు సచివాలయం ముందు సిఐటీయు ఆద్వర్యంలో కార్మికులు ఆందోళన చేపట్టారు. డిఎల్పీఓ శివనారాయణరెడ్డి సచీవాలయం తనిఖీకి వచ్చిన నేపధ్యంలో కార్యాలయం వద్ద అతన్ని అడ్డుకున్నారు. క్లాప్ మిత్రలకు 10 నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నారు. గత నెల 19 వ తేదిన డీపీఓ అన్ని పంచాయతీలలో 10 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆదేశాలు జారీచేసిన ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో సిఐటీయు మండల కార్యదర్శి వెంకటేష్,లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెస్‌లో సత్తా చాటిన గ్రామీణ విద్యార్థి

విశాలాంధ్ర - మడకశిర : ఆ కుర్రాడిది కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన ఓ మారుమూల గ్రామం. అయితే నేమి చెస్‌లో సత్తాచాటి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యడు. అమరాపురం మండలం నిద్రగట్ట గ్రామనికి చెందిన ప్రకాష్ శారదమ్మ కుమారుడు ప్రజ్వల్ శిరా తాలూకా రంగనాథ్ పురంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. గత కొన్ని రోజులుగా పావగడలో బాల బాలికలకు జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రజ్వల్ మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. చక్కటి ఆటతీరు కనబరిచి గ్రామానికి తన చదివే పాఠశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకొచ్చిన ప్రజ్వల్‌ను పాటు ఉపాధ్యాయులు, ప్రోత్సహించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ జగదీష్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేమంజునాథ్‌ను గ్రామస్తులు అభినందించారు. మట్టిలో మాణిక్యాలు ఉన్నత శిఖంలు చేరుకోవాలని సూచించారు.

అప్పరాచెరువులో పంటకోత ప్రయోగం

విశాలాంధ్ర-బత్తలపల్లి : మండల పరిధిలోని అప్పరాచెరువు రెవెన్యూ గ్రామం రైతు జయరామిరెడ్డి పొలంలో వేరుశనగ పంటలో పంటకోత ప్రయోగాలు అధికారులు నిర్వహించారు. మండల గణాంక అధికారి డాక్టర్ కే. లక్ష్మీనరసింహాశర్మ, ఏవో ఓబిరెడ్డి, ఏఈఓ ఉపేందర్ రెడ్డి, ఎంపీఈఓ రవిచంద్ర పాల్గొని రైతులు సాగుచేసిన వేరుశనగ పంటలో దిగుబడిని అంచనా వేశారు.

బత్తాయి పంటలో నల్లి నివారణ చర్యలు

విశాలాంధ్ర ధర్మవరం:: రైతులందరూ బత్తాయి పంటలో నల్లి నివారణ చర్యలు పై ఉద్యాన అధికారిని అమరేశ్వరి పలు వివరాలను వెల్లడించారు. పచ్చ నల్లి.. ఇది ఆకుల పైన, కాయలపైన, రసాన్ని పీల్చడం వల్ల, చిన్న తెల్లని మచ్చలు ఏర్పడతాయని తెలిపారు. రెండవ రకం ఎర్రనల్లి లేదా మంగునల్లి.. ఇది తొలి దశలో ముదురు ఆకులను ఆశించి క్రమేణా కాయలను ఆశించి, రసాన్ని పీల్చడం వలన కాయలు ఊదా లేదా వక్కపొడి రంగుకు మారుతుందని తెలిపారు. ప్రొఫెనొట్ రెండు మిల్లీలీటర్లు/పెన జాక్విన్ రెండు మిల్లీలీటర్లు/స్పైరో మోసిఫిన్ ఒక మిల్లీలీటరు/డైకో ఫాల్ రెండు మిల్లీలీటర్లు/వెట్టబుల్ సల్ఫర్ మూడు గ్రాములు/ఫెన్ పైరాక్సీమేట్ ఒక మిల్లీలీటరు/హెచ్చిటియో జాక్స్ ఒక మిల్లీలీటరు లను ఏదేని ఒక మందుతో సూచించిన మోతాదులో లీటరు నీటికి కలిపి, పిచికారి చేస్తే నల్లిని నివారించవచ్చునని తెలిపారు. అవసరమైతే 7-10 రోజుల తర్వాత మందులు మార్చి రెండవ పిచకారి చేయవచ్చునని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలి

రాష్ట్రపతికి ఫిర్యాదు సంతకాల సేకరణ

విశాలాంధ్ర-బత్తలపల్లి: చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామాల్లో వరదా పురంసూరి వర్గీయులు ఇంటి, ఇంటికీ తిరుగుతూ సంతకాలు సేకరించారు. ఏపీలో వైస్సార్సీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, వివరించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతికి మండలంలోని పలు గ్రామాల ప్రజల నుంచి ఫిర్యాదు లెటర్‌ని పోస్టల్ ద్వారా పంపారు. కార్యక్రమంలో కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, గంటాపురం ఈశ్వరయ్య, ఈశ్వరరెడ్డి, కోడెకండ్ల శేఖర్, రాఘవంపల్లి నరసింహులు, చంద్రశేఖర్, ముసుగు రామచంద్ర, సంజీవ్, ప్రభాకర్, సుధాకర్, నరేంద్ర, రామ నాయుడు, మల్లి, పుల్లప్ప, మారెప్ప, ధనుం జయ పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగాలకు మౌఖిక పరీక్ష

విశాలాంధ్ర– పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు మంగళవారం సబ్ కలెక్టర్ కార్తిక్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని 5 ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అర్హత గల అభ్యర్థుల కోసం మౌఖిక పరీక్షలు నిర్వహించారు. పెనుకొండ ప్రాజెక్ట్ పరిధిలో 6 హెల్పర్ పోస్టులకు 4గురు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. హిందూపూర్ ప్రాజెక్ట్ పరిధిలో మినీ అంగన్వాడి 1పోస్టుకు 4గురు దరఖాస్తు చేసుకోగా ముగ్గురు, ప్రాజెక్టు పరిధిలో నాలుగు హెల్పర్ పోస్టు ఉండగా ఎనిమిది మంది దరఖాస్తు చేసుకున్నారు మడకశిర ప్రాజెక్టు పరిధిలో మినీ అంగన్వాడీ ఒక పోస్ట్ కాళీ ఉండగా 6 మంది దరఖాస్తు చేసుకున్నారు హెల్పర్ పోస్టు పది ఉండగా 28 మంది దరఖాస్తు చేసుకొని 25 మంది హాజరయ్యారు. గుడిబండ ప్రాజెక్ట్ పరిధిలో మినీ అంగన్వాడీ ఒక పోస్ట్ కాళీ ఉండగా ముగ్గురు హాజరయ్యారు. హెల్పర్ పోస్టు రెండు కాళీ ఉండగా 9 మంది దరఖాస్తు చేసుకోగా ఏడు మంది హాజరైనారు. సోమందేపల్లి ప్రాజెక్టు పరిధిలో అనేకమంది దరఖాస్తు చేసుకున్నారు. డిప్యూటీ డీఎం ఎల్‌హెచ్ఓ మంజువాణి ఐసిడిఎస్పిడి లక్ష్మి కుమారి ఐదు ప్రాజెక్టుల సీడీపీవోలు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి..

విశాలాంధ్ర -ధర్మవరం: ధర్మవరం పట్టణం నడిబొట్టున గల స్థానిక ప్రెస్‌క్లబ్‌లో 8/6/2022వ తేదీన అధికార పార్టీకి చెందిన వర్గీయులు, తాము ప్రెస్‌మీట్‌లో ఉండగా దాడి చేశారని, ఏడాది గడిచినా కూడా మాకు పోలీస్ శాఖ ద్వారా న్యాయం జరగలేదని కోరుతూ ఎస్పీకి వినతి పత్రాన్ని ఏపీ ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలిగొల్ల పరమేష్ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మాపై దాడి చేసిన వారికి శిక్ష కూడా పడలేదు, ఎలాంటి చర్యలు కూడా తీసుకెళ్లలేదన్నారు. తప్పుడు సెక్షన్లు పెట్టి పోలీసు కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా న్యాయం చేయాలని, నిందితులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

మానసిక ఆరోగ్యంతో కూడిన సమాజం అవసరం..

జూనియర్ సివిల్ జడ్జ్ శివపార్వతి

విశాలాంధ్ర -ధర్మవరం: ఆరోగ్యంతో కూడిన సమాజం ఎంతో అవసరమని జూనియర్ సివిల్ జడ్జ్ శివపార్వతి తెలిపారు. మంగళవారం ఎల్సికేపురంలోని భవిత మానసిక పాఠశాలలో మానసిక ఆరోగ్య దినోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వీరితోపాటు ఎంఈఓ గోపాల్ నాయక్, డాక్టర్ చంద్రిక, అడ్వకేట్లు బాల సుందరి, బిల్లే రవీంద్ర పాల్గొన్నారు. అనంతరం జడ్జి శివ పార్వతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ మానసిక పిల్లలను ప్రేమను అందించి, వారికి మంచి జీవితాన్ని ఇవ్వాలని తెలిపారు. సమాజంలో బాధల్లో ఉన్న వ్యక్తిని ఓదార్పునివ్వడం అనేది మానవతా విలువలను పెంచుతుందని తెలిపారు. మానసిక ఆరోగ్యం కోసం యోగా, ప్రాణాయామం, శారీరక శ్రమ, మంచి ఆలోచనలు, మంచి నడవడికలు, ఫిజియోథెరపీ లాంటివి తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రేమ, దయ, ఓదార్పు అనేటివి జీవితంపై ఆశ కలిగించేలా తోడ్పాటు చేయడం సమాజములో ఉన్న ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో భవిత స్కూల్ టీచర్లు రమాదేవి, తిప్పేస్వామి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నాగప్ప, తల్లిదండ్రులు మానసిక విద్యార్థులు పాల్గొన్నారు.

మానవజన్మ అందరికీ సమానమే..

విశాలాంధ్ర -ధర్మవరం: మానవ జన్మ అందరికీ సమానమేనని, స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కులు కూడా అందరికీ సమానంగా ఉండాలని స్పందన హాస్పిటల్ అధినేత. డాక్టర్ బషీర్ పేర్కొన్నారు. మంగళవారం మానసిక ఆరోగ్య దినోత్సవ సందర్భంగా వారు పలు విషయాలను తెలియజేశారు. మానసిక వ్యాధులతో బాధపడే వారి యెడల వివక్ష, చులకన ధోరణి అవలంబించడం సరైన పద్ధతి కాదన్నారు. మానసిక రోగుల పట్ల తల్లి దండ్రులతో పాటు ప్రతి ఒక్కరూ ప్రేమ, అభిమానం చూపాలని కోరారు. అందుకే ప్రపంచ మానసిక ఆరోగ్య సమైక్య సంస్థ"మానసిక ఆరోగ్యం అనేది సార్వత్రిక మానవ హక్కుగా ప్రకటిం చిందని గుర్తు చేశారు. తగిన వైద్య సహాయం పొంది మంచి జీవితాన్ని గడపాలని తెలిపారు.

చంద్రబాబు విడుదల కావాలని పూజలు

విశాలాంధ్ర - ధర్మవరం: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల కావాలని ఆకాంక్షిస్తూ దుర్గమ్మ గుడిలో టీడిపి నాయకులు కార్యకర్తలు మంగళవారం పూజలు నిర్వహించారు. నాయకులు కమతం కాటమయ్య, పని కుమార్, కేశగాల్లా శ్రీనివాసులు, టీరే శ్రీనివాసులు, పరిసే సుధాకర్ మాట్లాడుతూ నేదు వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించడం బెదిరింపు ధోరణికి వెళ్లడం సరి అయిన పద్ధతి కాదన్నారున.. కార్యక్రమంలో రాళ్లపల్లి షరీఫ్, అంబటి సనత్, గోషల శ్రీరాములు, కేతినేని రాజా, కొత్తపేట ఆది, బొట్టు కృష్ణ, కత్తుల బాబ్జి, మాధవరెడ్డి, అద్ర మహేష్, రాయపాటి శివ పాల్గొన్నారు.